

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

బుధవారం | 04 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


# ఎలాంటి తప్పులకు తావివ్వరాదు

**పటిష్టంగా ఎన్నికల ప్రక్రియ**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి తప్పులకు తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, తహసీల్దారులు, మండల ఎంపీడీవోలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన అభ్యర్థిత్వ ఉపసంహరణ కు గడువు ముగుస్తుందని స్పష్టం చేశారు. ఉపసంహరణ..మిగతా 2లో



# థర్మల్ డ్రోన్‌తో పులి కదలికలు

**పట్టుకునేందుకు అధికారుల వ్యూహం**

**రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లొద్దు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**గ్రామాల్లో పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**యాదాద్రి భువనగిరి/ అక్షిత న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని గ్రామాల పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లుగా అటవీ శాఖ అధికారులు గుర్తించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రాజపేట మండలం బసంతాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి పులి దాడిలో మృతి చెందిన లేగ దూడ సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఇటీవల గ్రామాలలో పులి సంచరిస్తున్నందున పులిని పట్టుకోవడానికి చేసే ప్రయత్నాలపై అటవీ అధికారులతో కలెక్టర్ చర్చించారు. అటవీ అధికారులు పులిని పట్టుకోవడానికి ..మిగతా 2లో

# సఖి కేంద్రంతో మహిళలకు సేవలు

**సఖి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ ఆటోనగర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న వన్ స్టాప్ సఖి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ నిర్మాణంలో ఉన్న సఖి భవనాన్ని పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణానికి అవసరమైన అదనపు నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు..మిగతా 2లో

# పోలింగ్ సిబ్బందికి రెండవ రాండమైజేషన్ ప్రక్రియ



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది కేటాయింపులో భాగంగా రెండవ రాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రమేష్ సమక్షంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లాలోని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ..మిగతా 2లో



# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**సిబ్బంది సమయపాలన పాటించాలి**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన ..మిగతా 2లో

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి...**

వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వివిధ వార్డులు, పలు విభాగాలను పరిశీలించి, చికిత్స పొందుతున్న రోగులను వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త నిల్వ గదిని పరిశీలించి వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై విచారించి వైద్యులతో





సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేవారిలో సామాన్యులు, ఆదివాసి గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. రోగుల ఆరోగ్య స్థితిగతులపై వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బందికి రెండవ రాండమైజేషన్ ప్రక్రియ





**మొదటి పేజీ తరువాయి...**

నందికొండ, చండూర్, చిట్యాల, దేవరకొండ, హాలియా, మిర్యాలగూడ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లకు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.అన్ని మున్సిపాలిటీలలో మొత్తం 162 వార్డులు, 475 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 20 శాతం రిజర్వుతో కలిపి ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక పి ఓ,ఒక ఏపిఓ,ఇతర పిఓల చొప్పున మొత్తం 1713 మంది పోలింగ్ సిబ్బందిని రెండవ రాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు తెలిపారు.

పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాండమైజేషన్ విధానం అత్యంత కీలకమని అన్నారు.

ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి తదితరులు హాజరయ్యారు.

## సఖి కేంద్రంతో మహిళలకు సేవలు



**మొదటి పేజీ తరువాయి...**

సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సఖి భవనానికి అనుబంధంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వెంటనే డిమార్కేషన్ చేయాలని స్థానిక తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. సఖి కేంద్రం ద్వారా మహిళలకు సమగ్ర సేవలు అందే విధంగా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తహశీల్దార్ శ్రీకాంత్, సఖి కేంద్ర నిర్వాహకులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## థర్మల్ డ్రోన్‌తో పులి కదలికలు



**మొదటి పేజీ తరువాయి...**

థర్మల్ డ్రోన్‌ను ఉపయోగించి పులి సంచరిస్తున్న ప్రదేశాలను వీడియో తీయడం ,ట్రాప్ కెమెరా, పులిని బంధించడానికి బోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అటవీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ప్రత్యేకంగా అడవి ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లకూడదని, వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని తెలిపారు.రాత్రి వేళలో పశువులను బయటికి వదలకుండా పశువుల పాకలో వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు.పులి కనిపించినట్లు గమనించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు లేదా స్థానిక గ్రామ పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.వాటి దగ్గరకు వెళ్లే ప్రయత్నం చేయరాదని అన్నారు.జిల్లా యంత్రాంగం అటవీ శాఖ సిబ్బంది పులి అడుగు జాడలను గమనిస్తూ,దాని పట్టుకోవడానికి, అడవిలోకి పంపడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భయాందోళనకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎలాంటి తప్పులకు తావివ్వరాదు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రక్రియ పూర్తి అయిన అనంతరం మిగిలిన అభ్యర్థుల వివరాలను నమూనా?7 (ఫారం?7) లో నమోదు చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్‌ను సక్రమంగా రూపొందించాలని, నమూనా?7 తయారు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాలని తెలిపారు. మొదట రాజకీయ పార్టీల బీ?ఫారమ్‌లు ఆధారంగా ఆయా అభ్యర్థులకు సరైన గుర్తులు కేటాయించాలని, అనంతరం స్వతంత్ర అభ్యర్థులు కోరుకున్న విధంగా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు వారికి గుర్తులు కేటాయించాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, డిఆర్‌డిఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్షించాల్సినవారే భక్షిస్తే అటవీ రక్షకులెవరు?

**30 కాదు ! వందలాది మహా వృక్షాల తొలగింపు**

**అడవిని నరికి కోర్టుకు తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**అంబేద్కర్ సాక్షిగా బహిరంగ చర్చకు సవాల్**

**సాక్షాలతో నిరూపిస్తాం ? రేణుక అక్షర మహిళా మండలి హెచ్చరిక**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** మణుగూరు గుట్ట మల్లారం నుంచి కమలాపురం వరకు అక్రమంగా అడవిని నరికి, న్యాయస్థానానికి తప్పుడు నివేదికలు సమర్పిస్తూ ఇసుక లారీల రాకపోకలకు అక్రమ రహదారి ఏర్పాటు చేశారని రేణుక అక్షర మహిళా మండలి తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మొత్తం వ్యవహారం వెనుక బడా ఇసుక కాంట్రాక్టర్లకు అటవీ శాఖ అధికారులు వత్తాసు పలుకుతూ లంచాలు తీసుకున్నారని మండిపడ్డారు.

**వందలాది మహా వృక్షాల తొలగింపు**

సుమారు 5 కిలోమీటర్లకు పైగా విస్తీర్ణంలో ఉన్న అడవిని పూర్తిగా తొలగించి, వందలాది మహా వృక్షాలను నరికి దాదాపు 40 మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. అయితే న్యాయస్థానానికి మాత్రం కేవలం 30 చెట్లు మాత్రమే తొలగించామని తప్పుడు నివేదికలు సమర్పించి, కోర్టును కూడా తప్పుదారి పట్టించి అనుమతులు తెచ్చుకున్నారని తెలిపారు.

**ఇసుక కాంట్రాక్టర్లకు రాజమార్గం కోసం కుట్ర**

ఈ రహదారి నిర్మాణం మొత్తం ఇసుక లారీలు నిర్బంధం లేకుండా తిరగడానికి రాజమార్గం ఏర్పాటు చేయడానికే చేస్తున్న కుట్రగా రేణుక అక్షర మహిళా మండలి అభిప్రాయపడింది. అడవిని రక్షించాల్సిన అటవీ శాఖ అధికారులే లంచాల మోతలో అడవిని అమ్ముకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

**అంబేద్కర్ సాక్షిగా బహిరంగ చర్చకు సవాల్**

ఈ వ్యవహారంపై అటవీ శాఖ అధికారులు అంబేద్కర్ సాక్షిగా ప్రజల ముందే బహిరంగ చర్చకు రావాలి అంటూ మహిళా మండలి సవాల్ విసిరింది. ఎంత మేరకు అడవిని నరికి నాశనం చేశారో సాక్ష్యాలతో సహా నిరూపిస్తామని స్పష్టం చేసింది.గిరిజన జీవనాధారంపై దాడి దొంగ పత్రాలు సృష్టించి గిరిజనులకు అన్నం పెట్టే అడవిని, పక్షుల నివాసాలను, జంతువుల ఆవాసాలను నాశనం చేసిన పాపం అటవీ అధికారులను వెంటాడుతుందని హెచ్చరించారు.రక్షించాల్సిన వారే భక్షిస్తే వారు అటవీ రక్షకులు ఎలా అవుతారో అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు.

**హైకోర్టును ఆశ్రయిస్తాం**

ఈ అక్రమాలపై హైకోర్టును ఆశ్రయిస్తామని, ఇందులో భాగస్వాములైన అటవీ అధికారులు, ఇసుక కాంట్రాక్టర్లందరినీ జైలుకు పంపించే వరకు తమ పోరాటం ఆగదని రేణుక అక్షర మహిళా మండలి స్పష్టం చేసింది.ఈ సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డి బోయిన రేణుక, కన్నాపురం శైలజ, దేరంగుల సుజాత, డాకూరి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవకురాలు బోళ్ల సుజాత మరణం తీరని లోటు

**నిరంతరం ప్రజల్లో ఉండి తపించిన స్నేహశీలి**

**స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్న బోళ్ల**



**వరంగల్,అక్షిత బ్యూరో:** ఖిల్లా వరంగల్ కేంద్రంగా "ఒరుగల్లు మహిళా మండలి" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ సామాజిక కార్యకర్త బొల్ల సుజాత అకాల మరణం ఎంతో బాధాకరమని,గత 30 సంవత్సరాలకు పైగా ఆమె నిరంతరం సమాజ హితార్థం పనిచేస్తూ, ముఖ్యంగా

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మహిళా సాధికారత, నాన్?ఫార్మల్ ఎడ్యుకేషన్, డ్రాప్అవుట్ పిల్లల విద్య కోసం రెసిడెన్షియల్ బ్రిడ్జ్ క్యాంపులు నిర్వహించడం ద్వారా అనేక మంది పిల్లలు, మహిళల జీవితాల్లో వెలుగు నింపారనీ ఒక నిబద్ధత గల, అంకితభావంతో పనిచేసిన వ్యక్తిత్వం. ఆమె సేవా దృక్పథం, త్యాగబుద్ధి, సమాజం పట్ల చూపిన ప్రేమ ఎన్నటికీ మరచిపోలేనివి. ఆమె చేసిన సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయనీ ఆమె వియోగంతో శోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు తమ హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తున్నామని.

స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు మండల పరశు రాములు, లయన్ నరహరి సుధాకర్ రెడ్డి, డాక్టర్ పాలడుగుల సురేందర్, శ్రీ దాస్యం వేణుగోపాల్, పనికర సత్యనారాయణ, అనిల్, పాలడుగుల నిర్మల, తదితరులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు కుల బాంధవులు, పలు ఉపాధ్యాయులు, అధికారులు అనధికారులు పాల్గొని వారి పార్థివదేహానికి నివాళు లర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## గాయపడిన హోంగార్డుకి ఆర్థిక సాయం అందించిన ట్రాఫిక్ పోలీసులు



**వరంగల్, అక్షిత బ్యూరో:** హన్మకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ డి. శ్యామ్ బాబు సొంత పని లో భవనం మీద నుండి కింద పడిన హోంగార్డుకు వెన్నుపూస, కాలుకు తీవ్రగాయాలు కావడంతో స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి, గాయపడిన భాగాలకు శస్త్ర చికిత్సలు చేయించడంతో, పెద్ద మొత్తం చికిత్స ఖర్చు కావడం తో ఈ ఖర్చు హోంగార్డుకు భారం అయినట్లుగా భావించి వెంటనే స్పందించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వంతు సహాయంగా 50వేల రూపాయలను సేకరించడం తో పాటు, హాస్పిటల్ యాజమాన్యంతో ముచ్చటించి, చెల్లించాల్సిన చికిత్స బిల్లులో మరో 45 వేల రూపాయల మినహాయింపు ఇప్పించారు.

మంగళవారం హనుమకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సీతా రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి, గాయపడిన హోంగార్డును పరామర్శించి, సిబ్బంది సమకూర్చిన ఆర్థిక సహాయాన్ని అందజేసారు.

## సిల్వర్ మెడల్ సాధించిన నవీన్ కుమార్



**వరంగల్, అక్షిత బ్యూరో:** సికెఎం గవర్నమెంట్ కళాశాల విద్యార్థి నవీన్ కుమార్ కు పారా అథ్లెటిక్స్ లో సిల్వర్ మెడల్

సీనియర్ తెలంగాణ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2026 గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరిగిన 100 మీటర్ల పరుగు పందెం కేటగిరీలో సికేఎం గవర్నమెంట్ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరంలో చదువుతున్న మల్లం నవీన్ కుమార్ సిల్వర్ మెడల్ సాధించినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వరప్రసాద్ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్నప్పటికీ ఆటగాళ్లు తమ ప్రతిభతో అద్భుత విజయాలు సాధిస్తున్నారని నవీన్ అంగవైకల్యం బలహీనత కాదు అని నిరూపించడం జరిగిందనీ క్రమశిక్షణ, సాధన, ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యం ఉన్న విజయం సాధించవచ్చని నిరూపించాడన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ విజయ పాల్ రెడ్డి, లైబ్రరీ అనిల్, కెప్టెన్ సతీష్, శ్రీనివాస్, స్రవంతి, చంద్రమోహన్ తదితర విద్యార్థిని విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# స్థానిక వ్యాపారుల రక్షణకై ఇతర రాష్ట్రాల షాపులను నియంత్రించాలి

**ఇతర రాష్ట్రాల వారితో లోకల్ వ్యాపారులు దివాలా**

**వలిగొండ వర్తక వ్యాపార సంఘం జె ఏ సి వినతి**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండలో ఇతర రాష్ట్రాల వ్యాపారుల విస్తరణ స్థానిక వ్యాపారులకు నష్టం కలిగిస్తోందని వారి జీవనోపాధికి ఆటంకం కలిగిస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఈ నేపథ్యంలో స్థానిక వ్యాపారులను రక్షించేందుకు ఇతర రాష్ట్రాల వారికి షాపులు ఏర్పాటు చేయకుండా కట్టడి చేయాలని వలిగొండ వర్తక, వ్యాపార సంఘం జె ఏ సి సంఘం ప్రతినిధులు స్థానిక ఎమ్మార్వో,ఎం పి డి ఓ,ఎస్సై యుగేందర్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ ల కు వినతిపత్రం సమర్పించారు.అనంతరం వర్తక సంఘం అధ్యక్షుడు బెలిదే శ్రీనివాస్ మాట్లాడుతూ వలిగొండలో తక్కువ జనాభా ఉన్నప్పటికీ ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో దుకాణాలు ఉండటం వల్ల స్థానిక వ్యాపారులు నష్టాల్లో కూరుకుపోయారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వ్యాపారం చేసే వారు అధిక కిరాయిలు ఇచ్చి షాపులు తీసుకోవడం వల్ల స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యాపారులు కొద్ది నెలలు మాత్రమే వ్యాపారం చేసి వెళ్లిపోతున్నారని, దీని వల్ల మార్కెట్ స్థిరత్వం దెబ్బతింటోందని పేర్కొన్నారు. స్థానికంగా సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని తెలిపారు.

ఇలా కొనసాగితే భవిష్యత్తులో స్థానిక వ్యాపారులు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని, చేతివృత్తులు, కులవృత్తులపై ఆధారపడి జీవించే ప్రజలు రోజువారీ కూలీలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక నిరుద్యోగ యువతకు కొత్తగా వ్యాపారం ప్రారంభించే అవకాశాలు తగ్గిపోతాయని చెప్పారు. కావున స్థానిక వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇతర రాష్ట్రాల వారికి షాపులు ఏర్పాటు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని వలిగొండ వర్తక, వ్యాపార సంఘం జె ఏ సి విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో బిసి సంఘం అధ్యక్షుడు సాయిని యాదగిరి,బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జానీ అఫ్రోజ్, వర్తక సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జూ పార్కులో వైట్ టైగర్ మృతి



**వరంగల్, అక్షిత బ్యూరో:** హన్మకొండ జిల్లా హంటర్ రోడ్డు లోని కాకతీయ జూలజికల్ పార్క్ లో వైట్ టైగర్ (శరణ్) మంగళవారం తెల్లవారుజామున ఎక్సోజర్ లో మృతి చెందిందనీ వృద్ధాప్యం, మల్టీ ఆర్గాన్ ఫెల్యూర్ తో చనిపోయినట్లు జూ అధికారులు వెల్లడించారు.

మంగళవారం పులి అంత్యక్రియలు చేసినట్లు జూపార్క్ పర్యవేక్షణ అధికారి మయూరి తెలిపారు. శరణ్ ను హైదరాబాద్ జూపార్క్ నుంచి గత జూలైలో వరంగల్ తీసుకొచ్చారన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నందిని



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఫిబ్రవరి 2వ తేదీన జేఎన్ఎస్ హనుమకొండ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ (16 సంవత్సరాలు) ఎంపిక పోటీలో వర్ధన్నపేట మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాల విద్యార్థిని మంద నందిని (10 వ తరగతి) పాల్గొని తన క్రీడా ప్రతిభతో నిజామాబాద్ జిల్లా కుమ్మరి పల్లి లో ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జరుగు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జట్టుకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ, వ్యాయామ ఉపాధ్యాయులు జలగం రఘువీర్ తెలిపారు.

తన క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని గ్రామ సర్పంచ్ మన్నూరు శారద సోము, ఉప సర్పంచ్ సంకినేని గంగరాజు, ప్రపోజ్ చైర్మన్ సునీత, ఎంఈఓ శ్రీధర్ గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు

## ధూప దీప నైవేద్య అర్చక సంఘం కార్యవర్గం ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా పీ.వీ లక్ష్మీకాంతాచార్యులు**





**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చౌదర్పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పీవీ లక్ష్మీకాంత ఆచార్యులు, ఉపాధ్యక్షులు నటరాజ్, ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్ర రావు, ప్రచార కార్యదర్శులు నవీనాచార్యులు, శ్రీహరి ఆచార్య, గౌరవాధ్యక్షులుగా కృష్ణమాచార్యులు, విరాట ఆచార్యులు, కోశాధికారి బాల లింగయ్య, నాగయ్య స్వామి, లక్ష్మీకాంతరావు, నారాయణరావు, దిలీప్ స్వామి, శ్రీహరి ఆచార్యులు, మండల ఇన్చార్జులు మరియు తోటి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పిల్లలకు అవగాహన కల్పించాలి




**భువనగిరి/ అక్షిత న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డైరెక్టర్ షేక్ హమీద్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం రోజున భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడబ్ల్యుసి చైర్మన్ బండారు జయశ్రీ, షేక్.హమీద్ పాషా మాట్లాడుతూ గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన పెంపొందించడం,ముఖ్యంగా చిన్నారులను లైంగిక వేధింపుల నుండి రక్షించడం చాలా కీలకమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు సురక్షితమైన స్పర్శ (ప్రేమ) మరియు అసురక్షిత స్పర్శ (భయం/అసౌకర్యం) మధ్య తేడాను, ప్రైవేట్ భాగాల గురించి, అలాగే ఎవరైనా ఇబ్బంది పెడితే "వద్దు" అని గట్టిగా చెప్పి, వెంటనే నమ్మకమైన పెద్దలకు తెలియజేయడం వంటివి నేర్పించాలన్నారు.చిన్న పెద్ద తేడా లేకుండా ఆడవారిపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించడానికి ప్రతి తల్లిదండ్రి,ఉపాధ్యాయుడు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.తల్లి దండ్రులు పిల్లలతో స్నేహంగా ఉంటూ, ప్రతిరోజూ వారి స్కూల్ లేదా బయట విషయాలు అడిగి తెలుసుకోవాలని. వారిలో ఏమాత్రం భయం కనిపించినా వాటి గురించి అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సి.డబ్ల్యు.సి చైర్మన్ జయశ్రీ పిల్లలకు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల అధ్యక్షత వహించిన ఇట్టి కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ దశరథ ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు లావణ్య,చింత ఉమ కోశాధికారి, స్వాతి,అనిత,నాగరాణి,ఉపాధ్యాయులు టి. బాలమణి,ఎస్.పద్మ శ్రీదేవి,రహీమున్నిసా,తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అభ్యర్థులు వీరే

**షాద్ నగర్ మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** షాద్నగర్ బిఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థుల జాబితాను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రకటించారు. 1 - గౌస్ జానీ,2 - చెట్ల నరసింహ,3.నందారం అశోక్ యాదవ్4 - చల్లవాని పాండురంగారెడ్డి,5 - అశ్విన్ ప్రవీణ్,6 - రాజేందర్ సింగ్, 7 - ఈశ్వర్ రాజు, 8 - భిక్షపతి ,9 - చేగురి వేణుగోపాల్, 10 - చేరక అఖిల,11 - పిల్లి శారద, 12 - ఎంఎస్ నటరాజన్,13 - కొండ లక్ష్మీ మహేష్,14 - బచ్చలి నరసింహ,15 - కుందుటి మహేశ్వరి,16 - ఒగ్గు జయలక్ష్మి కిషోర్,17 - గౌసియా బేగం సలీం,18 - ప్రేమలత యుగంధర్,19 - ఆల్మా బేగం అద్దు, 20 - పినమోని గోపాల్,21 - జీటీ వసంత శీను, 22 - నడికూడా అనిత రఘునాథ్,23 - ఈగ వెంకట్రాంరెడ్డి,24 - జయంతి రాఘవేందర్,25 - నక్కల వెంకటేష్,26 - ఎస్సీ శివ,27 - జూపల్లి శంకర్,28. చేగురి లక్ష్మీప్రసన్న వేణులకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఫాంలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు వి నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, వేణు, వెంకటరామిరెడ్డి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ ప్రజల రుణం తీర్చలేనిది

**పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోలేను**

**ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్గొండ ప్రజల రుణం తీర్చుకోలేనిది**

**నల్గొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధం**

**పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం**



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : ప్రతి విద్యార్థిలో నా కొడుకును చూసుకుంటా. వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తా, అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు నిర్మిస్తున్న. పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన మోడల్ స్కూల్స్ గా మారుస్తా, నా చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తా నల్లగొండను. హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతా. 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తా. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తా, అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతా సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యం, ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడి సొంతింటి కల నిజం చేస్తా ప్రతి పక్షాల మాయమాటలు నమ్మకండి..వారికి ఓటు వేస్తే వృధానే నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోండి చేతి గుర్తుకు ఓటు వేస్తే 5 ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటా నేను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదు అన్ని వర్గాల ప్రజలు నా వాళ్లే. ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రచారంలో అడుగడుగునా నీరాజనం పలికిన నల్లగొండ ప్రజలు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థుల తరుపున రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో అడుగడుగునా మంత్రికి నల్లగొండ పట్టణ ప్రజలు నీరాజనం పలికారు. మంచి చెడులో అండగా నిలిచే కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటామని ప్రతినబూనారు. మంత్రి ప్రచారంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. మొదట చర్లపల్లి (15)వ డివిజన్ అభ్యర్థి పెరిక నాగరాజు, మర్రిగూడ 14 డివిజన్ అభ్యర్థి బొజ్జ శంకరయ్యకు మద్దతుగా చర్లపల్లి బొడ్రాయి చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. అనంతరం 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మామిడి కార్తీక్, 27 డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫీక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్ (బషీర్), 30 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్ తరపున విస్తృత ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ గా మార్పితే జరిగే లబ్ధి, కార్పొరేటర్లు, కొత్త మేయర్ వస్తే జరిగే అభివృద్ధి,ఉసంక్షేమం పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ఐదు సార్లు నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నా నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోలేనిదని, నల్లగొండ ప్రజలతో నాది విడదీయని ఆత్మీయబంధమన్నారు. నల్గొండనే నా ఇల్లు. నల్గొండనే నా ప్రాణం. నల్గొండనే నా కుటుంబం. నల్గొండనే నా జీవితమని, పేదప్రజల మధ్యలో ఉండడం నాకిష్టం అని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తట్టుకోననీ, ప్రతి విద్యార్థిలో తన కొడుకును చూసుకుంటా. వారు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు ఐతే సంతోషిస్తానని చెప్పారు. అందుకే ప్రతీక్ పేరు మీద ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల అంత ర్జాతీయ ప్రమాణాలతో నిర్మించానని, పట్టణంలోని 18 ప్రభుత్వ స్కూల్స్ ను నాణ్యమైన విద్యను అందించే మోడల్ స్కూల్స్ గా మారుస్తానని తెలిపారు. తన చివరి శ్వాస వరకు పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తానని, నల్లగొండను. హైదరాబాద్ లాంటి నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. 48 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి క్లీన్ స్వీప్ చేస్తే. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి అధిక నిధులు తెస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తానని, అభివృద్ధిలో నల్లగొండను నెంబర్ వన్ గా నిలుపుతానని అన్నారు. సన్న బియ్యంతో పేదవాడి ఆకలితీర్చడమే నిజమైన ఇందిరమ్మ రాజ్యమని, 10ఏళ్ల అధికారంలో ఉన్న వాళ్ళు కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరిట కాలయాపన చేశారనీ, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లతో ఒక్కో ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయం చేస్తూ. పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్నామని తెలిపారు. ఓటు కోసం ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలు నమ్మవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారికి ఓటు వేస్తే వృధానే అవుతుందని, నా దగ్గరికి మీ సమస్యలు తీసుకువచ్చే కాంగ్రెస్ కార్పొరేటర్లను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల చదువుకు, వైద్యానికి, ఏ ఆపద వచ్చిన ఆర్థిక సాయం చేయమని నా దృష్టికి తెచ్చే చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కార్పొరేటర్లను గెలిపిస్తే. ఐదు ఏళ్ల పాటు నల్లగొండ పట్టణ అభివృద్ధి నేను చూసుకుంటానని మంత్రి భరోసానిచ్చారు. తాను ఉండగా నల్లగొండలో శాంతి భద్రతలకు విఘాతం కలుగదనీ, అన్ని వర్గాల ప్రజలు తన వాళ్లే అని మంత్రి పునరుద్ఘాటించారు. కులం, మతం బేధం లేకుండా అభివృద్దే లక్ష్యంగా సాగుదామని, అందుకు నల్లగొండ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు పలకాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ హాఫీజ్ ఖాన్, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పీటీసి పాశం రామ్ రెడ్డి,12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా మామిడి కార్తీక్,27 డివిజన్ అభ్యర్థి సట్టు నాగమణి శంకర్, 28వ డివిజన్ అభ్యర్థి గుండబోయిన పుష్పలత వెంకన్న, 29వ డివిజన్ అభ్యర్థి గులాబ్ మహమ్మద్ షఫీక్, 26వ డివిజన్ అభ్యర్థి అసిమా సుల్తాన్ (బషీర్) 30 వ డివిజన్ అభ్యర్థి మారగోని నవీన్ గౌడ్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముత్తూట్ ఫైనాన్స్ కస్టమర్ సర్వీస్ లలో అలసత్వం వినియోగదారుల అసహనం..



శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆదర్శ్ నగర్ బ్రాంచ్ ముతూట్ ఫైనాన్స్ లో కస్టమర్ సర్వీస్ పై ఖాతాదారులు తీవ్ర ఆగ్రహం చెందుతున్నారు. వాళ్ల యొక్క బంగారం విడిపించడానికి డబ్బులు తీసుకుని వచ్చాక కూడా ఈరోజు రేపు అని వాయిదాలు వేస్తూ తీవ్ర ఇబ్బందులకి గురి చేస్తున్నారు. దీన్ని బట్టి కస్టమర్ లకి అనుమానం ఇంతకు ఆ బ్రాంచ్ లో బంగారం ఉందా లేదా అని ఆ యొక్క బ్రాంచ్ మేనేజర్ మీద అనుమానం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు.ఖాతా ఓపెన్ చేసేటప్పుడు పది నిమిషాలలో బంగారం పెట్టుకొని డబ్బులు ఇస్తున్నారు. అదే బంగారం విడిపించుకోవడానికి రెండు మూడు రోజులు టైం తీసుకుంటున్నారు అని వినియోగ దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఏజేఆర్ ఫౌండేషన్



వలిగొండ/ అక్షిత న్యూస్: వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య గుండె పోటుతో మరణించడం జరిగింది. సమాచారం ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజ్నెవా మంగళవారం సందర్శించారు.

ఈ సందర్భంగా అమ్మవారికి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆదిశంకరాచార్యుల విగ్రహాన్ని, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం గర్భగుడిలో అమ్మవారికి విశేష పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో సాగాయన్నారు. పూజానంతరం ఆలయ మండపంలో ముఖ్య అర్చకులు, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మ మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములను అన్నా లెజ్నెవాకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రెండ్స్ దుకాణంలో అగ్ని ప్రమాదం



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : ట్రెండ్స్ బట్టల దుకాణంలో అకస్మాత్తుగా మంటలు చెల్లరేగాయి. షాద్ నగర్ పట్టణంలోని ట్రెండ్స్ బట్టల దుకాణంలో మంటలు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. దట్టమైన పొగ కమ్ముదంతో పరిసర ప్రాంతాల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏం జరిగిందో తెలియదు కానీ దటమైన పొగ అలుముకుంది. మంటలు దట్టంగా వ్యాపించాయని చెప్పున్నారు. మంటలను ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## వెంకటయ్య మృతి గ్రామానికి వారి కుటుంబానికి తీరనిలోటు

### మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**వరంగల్,అక్షిత బ్యూరో:** వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన ప్రముఖ పత్రికలో జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న ఆకోజు సాంబయ్య తండ్రి ఆకోజు వెంకటయ్య (80) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

వెంకటయ్య వయసు విద్య అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. వెంకటయ్య పార్థివ దేహానికి స్థానికులు విచారం వ్యక్తం చేశారు. అందరితో కలివిడిగా మిదిలే వ్యక్తిగా గ్రామంలో మంచి పేరుగాంచిన వ్యక్తి వారి మధ్య నుండి దూరం అవడం అందరిని శోకసముద్రంలో ముంచింది.

వెంకటయ్య అంతిమ సంస్కారంలో పలువురు ప్రజా ప్రతినిధులు జర్నలిస్టులు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మంచోజు సత్యనారాయణ,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పాలడుగుల సురేందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

## కాంగ్రెస్ - బీఆర్ఎస్ పార్టీల మధ్యే మున్సిపల్ ఎన్నికల పోటీ

### మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :** రాబోయే మునిసిపల్ ఎన్నిల్లో మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ ఎగురవేస్తామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి దీమా వ్యక్తం చేశారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని కాంగ్రెస్ జిల్లా పార్టీ కార్యాలయంలో సుదీర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు భీ ఫారామ్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి మున్సిపాలిటీల చైర్మన్ పీఠాలను కైవసం చేసుకోసుకుంటామని తెలిపారు. ఎల్లంపేట్ మున్సిపల్ లో 24 వార్డులకు 18 వార్డులు కాంగ్రెస్ గెలువబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, అందరం కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీ ఫారమ్ ఇచ్చిన అభ్యర్థులకు ప్రతి ఒక్కరూ కి సహకరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఎవరైనా పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేసినట్లు తెలిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు దోపిడికి గురయ్యారని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నాసనం చేసిందన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని గాడిలోకి తీసుకువచ్చే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా సంక్షేమ పథకాలు అమలు చేసుకుంటూ వస్తుందన్నారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీల మధ్యే మున్నిపల్ ఎన్నికల పోటీ ఉండనుందని చెప్పారు. పైసలిచ్చి టికెట్ కొనుకునే మల్లారెడ్డి కి కాంగ్రెస్ తో పొంతన పెట్టవద్దన్నారు. బిజినెస్ కోసమే మల్లారెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. పైప్ లైన్ సమస్య వల్ల రాష్ట్రంలో నీటి సమస్య ఉందని, త్వరలోనే అది పరిష్కారం అవుతుందన్నారు. మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి, మాజీ కౌన్సిలర్ కౌడ మహేష్, నాయకులు శివ శంకర్, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇకనైనా మేల్కొవాలి... ఉద్యమకారులను ఆదుకోవాలి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో వినతి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిపెట్టి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో డిమాండ్లతో కూడిన వినతి పత్రం మంగళవారం సమర్పించారు. ముందుగా ఇచ్చిన సమాచారం మేరకే సుమారు వంద మంది తెలంగాణ ఉద్యమకారులు చేతిలో ప్ల కార్డులు పట్టుకుని నెత్తిన గాంధీ టోపీలు పెట్టుకుని జై తెలంగాణ నినాదాలతో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి క్రాస్ రోడ్డుకు చేరుకున్నారు. ఉద్యమకారులను నివారించేందుకు పోలీసులు చూసినప్పటి తాము ముందుగా సమాచారం ఇచ్చాకే మంత్రిని కలిసేందుకు వచ్చామని ఉద్యమకారులు బదులు చెప్పారు. అక్కడికి చేరుకున్న మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. తప్పక ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య మాట్లాడుతూ తొలి మలి దశ ఉద్యమంలో ఎన్నో ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే పదేళ్లపాటు అధికారంలో ఉన్న ఉద్యమ పార్టీ ఉద్యమకారుల ఆశయాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసిఆర్ ఉద్యమకారులను కూరలో కరివేపాకు లాగా తీసిపడేసాడని ఆరోపించారు.కేసిఆర్ చెప్పుడు మాటలు విని ఉద్యమకారులను దూరం పెట్టాడని, అదే బాటలో కాంగ్రెస్ పార్టీ కూడా నడవవద్దని మంత్రి పొంగులేటికి బత్తుల విన్నవించారు. రెండేళ్ల క్రితం ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాటను నిలబెట్టుకోవాలని సోమయ్య కోరారు. గత ఎన్నికల్లో ఉద్యమకారులు ముకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. దీనికి మంత్రి పొంగులేటి స్పందించి అతి త్వరలోనే ఉద్యమకారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిపించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమకారులు పనిచేయాలని మంత్రి పొంగులేటి కోరారు. అందుకు ప్రతిగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఉద్యమకారులు నిరుద్యోగులు మేధావులు అమరవీరుల కుటుంబాలు ముకుమ్మడిగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని బత్తుల సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ కుక్క సత్యం తునికిపాటి చారి అంగిడి బిక్షం భువనగిరి నరసింహారావు రామాంజనేయులు వడిత్యా రాజేష్ నాయక్ బొలికొండ పాపయ్య జంపాని అంజయ్య కుర్రి ముత్తయ్య కాలింగ్ గురవయ్య వడ్డేబోయిన వెంకటేశ్వర్లు ఉల్లోజు వెంకన్న మీగడ రామారావు ఉల్లంగి పద్మ గుమ్మ సీతమ్మ కలకోట అరుణ మేర నాగయ్య కెక్కర్ల శ్రీనివాస్ రావు కాకర్లమూడి సునీత గార్ల శేకర్ గోవిందు మడికంటి నాగభూషణం తెగుళ్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండలో 'సీఎం కప్' క్రీడా సంబరం

### ప్రతిభ చాటిన గ్రామీణ క్రీడాకారులు

### పోటీలను ప్రారంభించిన సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంపీడీవో లావణ్య




**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సీఎం కప్' పోటీలు మండల కేంద్రంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక విద్యోదయ హైస్కూల్ వేదికగా నిర్వహించిన ఈ మండల స్థాయి క్రీడోత్సవాలకు మండలంలోని అన్ని పాఠశాలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు భారీగా తరలివచ్చారు.

**క్రీడలతోనే సర్వతోముఖాభివృద్ధి:**

ఈ పోటీలను స్థానిక గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంపీడీవో లావణ్య ప్రారంభించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించినప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వం అలవడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ క్రీడా వేదికను ఏర్పాటు చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని మండల స్థాయిలో ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు.

**కోలాహలంగా క్రీడలు:**

మండల విద్యాధికారి రవి కుమార్, తహసీల్దార్ రాజకుమార్, ఎస్సై మహేందర్ సమక్షంలో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో వంటి వివిధ క్రీడాంశాల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ సత్తా చాటారు. మైదానమంతా క్రీడాకారుల కేరింతలు, పోటీల సందడితో సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో విద్యోదయ హైస్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు), ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల



### పుర పోరుకు కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : మున్సిపాలిటీ ఎన్నికలను పురస్కరించుకుని కాంగ్రెస్ నేతలు అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాపరెడ్డి లతోపాటు పలువురు నేతలు పట్టణంలోని 28 వార్డులకు గాను అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ బీఫాములను అందజేశారు.

మున్సిపాలిటీలోని మొత్తం 28 వార్డుల్లో 21వ వార్డు మినహా మిగిలిన 27 వార్డులకు కాంగ్రెస్ పార్టీ బీ?ఫారంలను అందజేసింది. అధికార పార్టీగా కాంగ్రెస్ తరపున అభ్యర్థుల ఖరారు జాబితాను పార్టీ వర్గాలు ప్రకటించాయి.

**వార్డు వారీగా కాంగ్రెస్ అభ్యర్థుల వివరాలు:**

1 మహమ్మద్ ఇర్ఫాన్ ఖాన్,2 బచ్చలి నరేష్,3ఆలోనిపల్లి రాజు గౌడ్,4 చేగూరు పుష్పమ్మ,5 సింగపాగ శిరీష,6రాజు నాయక్,7కొప్పునూరి ప్రవీణ్,8జయ ప్రకాష్ గౌడ్, 9గోద మాధవులు,10నడికుడ శ్రావణి,11గుడిపల్లి వినోద్ బీరప్ప,12 కలంకార్ దిలీప్,13 రిజ్వాన్ బేగం,14 అందే మోహన్,15 మరియా బేగం సాదిక్,16 వన్నాడ లావణ్య,17నాజియా బేగం (సర్వర్ పాషా),18 జమాల్పూర్ సంతోషి బాయి,19ఆఫ్రీన్ బేగం (షర్ఫుద్దీన్),20 డాకన్నగారి మనీష్,21 పెండింగ్..?,22 దిద్యాల శోభా,23 అగ్గనూరు బస్వం,24 అగ్గనూరు విశాల విశ్వం,25 పెంటయ్య,26 జామ మంజుల,27 మురళీమోహన్ (అప్పి),28 కాటం భాగ్యలక్ష్మి గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారుతో మున్సిపల్ ఎన్నికల ప్రచారం మరింత వేగం పుంజుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

# 31వ వార్డులో ఎర్నేని కుసుమ బాబు ఏక గ్రీవం

**పోటీలో ఉన్న వారు నామినేషన్ విత్ డ్రా చేసుకోవడంతో కుసుమ బాబు పోటీ లేకుండా ఎన్నిక**

**సహకరించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి, వార్డు నాయకుల కు కృతజ్ఞతలు..**





కోదాడ అక్షిత ప్రతినిధి: కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ బోణీ కొట్టింది.స్థానిక 31వ వార్డు నుండి కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు కాంగ్రెస్ పార్టీ పక్షాన నామినేషన్ వేశారు. గత మూడు రోజులుగా వార్డులో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. కాగా మంగళవారం నామి నేషన్ ల ఉప సంహరణ లో కుసుమ బాబు పై పోటీలో ఉన్న వారు తమ నామినేషన్ ను ఉప సంహరించు కోవడం తో కుసుమ బాబు ఏక గ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన ఏక గ్రీవం కు సహకరించిన మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి లకు, పోటీ నుండి ఉప సంహరించుకున్న అభ్యర్థులకు స్థానిక నాయకులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. తప్పకుండా వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తానన్నారు. ఏక గ్రీవం గా ఎన్నికైన కుసుమ బాబు, మాజీ సర్పంచ్ యెర్నేని బాబులకు స్థానిక నాయకులు, కార్య కర్తలు అభినందనలు తెలిపారు.

# చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ ఖాయం

**కొమురవెల్లి మండల నాయకుల ధీమా**



కొమురవెల్లి అక్షిత న్యూస్: చేర్యాల మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని కొమురవెల్లి మండల నాయకులు ఉద్ఘాటించారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొమురవెల్లి మండల పార్టీ శ్రేణులు చేర్యాల పట్టణంలోని 1వ వార్డు,2వ వార్డు, 9వ వార్డు మరియు 10వ వార్డుల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు.

ఇంటింటి ప్రచారంతో ప్రజల మద్దతు సేకరణ?ఈ సందర్భంగా మండల సర్పంచులు మరియు ముఖ్య నాయకులు ఇంటింటికీ తిరుగుతూ,అభ్యర్థుల గెలుపు ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలే తమ అభ్యర్థులను గెలిపిస్తాయని వారు పేర్కొన్నారు.?అత్యధిక మెజార్టీ 1,2, 9, 10 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, చేర్యాల అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను కోరారు.

చేర్యాల పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే కారు గుర్తుపై ఓటు వేసి మన అభ్యర్థులను గెలిపించాలి.వార్డుల వారీగా ఉన్న సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉంది.అని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు మండల స్థాయి ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పుల బిక్షం భౌతికాయానికి పుష్పమాలతో శ్రద్ధాంజలి ఘటించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

**పేరబోయినగూడెంలో విషాదం ఉప్పుల బిక్షం అకాల మరణం**

**శోకంలో మునిగిన మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నేతల పరామర్శ**

**ఈ కష్ట సమయంలో పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా**

**ఉప్పుల బిక్షం మరణం గ్రామానికి తీరనిలోటు మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు**




నాగారం అక్షిత న్యూస్ : మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామంలో ఉప్పుల బిక్షం మరణం, మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు. పేరబోయినగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల బిక్షం మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారి అకాల మరణం పట్ల గ్రామ ప్రజలు తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేయగా, శోక సంతప్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మృతుని భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ, గ్రామం తరపున అండగా నిలుస్తామని తెలిపారు. మృతుడు ఉప్పుల బిక్షం గ్రామంలో మంచి పేరు, గౌరవం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందాడని, వారి మరణం గ్రామానికి తీరని లోటు అని అన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ఆ దుఃఖాన్ని తట్టుకునే శక్తి ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు గుండగాని అంబయ్య, యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, కూరం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్, నరసింహుల గూడెం సర్పంచ్ తరాల అంజి, గ్రామ మాజీ సర్పంచ్ తీగుళ్ల ప్రశాంత్, కడారి సత్తయ్య, దొడ్డి ప్రేమయ్య, తీగుళ్ల యాదగిరి, చిలుకూరి మణికుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ



నర్సంపేట, అక్షిత ప్రతినిధి): పట్టణంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం జనరల్ నాలెడ్జ్, గణిత పుస్తకాలు మరియు పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు. వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీలో సుదర్శన్ గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ఏఎస్ఆర్ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ పాల్గొన్నారు.

?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో ప్రతిభ గల విద్యార్థులను గుర్తించి స్వచ్ఛంద సంస్థల ద్వారా అన్ని విధాలా ప్రోత్సహిస్తామని తెలిపారు. గతంలో ఎంసెట్ ఉచిత కోచింగ్ ద్వారా స్టేట్ ర్యాంకులు సాధించడంలో తోడ్పాటు అందించామని, గత 30 ఏళ్లుగా రైతులు, విద్యార్థులు, వినియోగదారుల చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోయిన వెంకటస్వామి, నాగిల్లి సారంగం, మొగిలిచర్ల రాము, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

బుధవారం | 04| ఫిబ్రవరి | 2026

## మల్లన్న స్వామి దేవాలయ ఏఈఓ బదిలీ



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కొమురవెల్లి దేవాలయంలో ఏఈఓ గా విధులు నిర్వహిస్తున్న గంగా శ్రీనివాస్ బదిలీపై బాసర దేవాలయం కు బదిలీ అయిన సందర్భంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి డిప్యూటీ కమిషనర్ టంకాశాల వెంకటేష్ వారికి శాలువాతో సత్కరించారు. ఈవో మాట్లాడుతూ ఉద్యోగంలో బదిలీ అనేది సర్వ సాధారణమైన విషయమని దేవాదాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు అతని మాతృ సంస్థ అయిన జ్ఞాన సరస్వతి దేవస్థానం బాసర కు బదిలీ అయినందున డ్యూటీ నుండి రిలీవ్ చేయడం జరిగిందని తెలిపారు. 2019వ సంవత్సరం నుండి ఈ దేవాలయంలో ఏఈఓ గా విధులు ఇప్పటివరకు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, పర్యవేక్షకులు నీల చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ శంకర్, మధుకర్, కంప్యూటర్ ఆపరేటర్ శ్రీనివాస్, సిద్దయ్య తదితరులు ఉన్నారు.

## మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో 58వ డివిజన్ ఏకగ్రీవంగా ఎన్నికైన చలువగాలి రమాదేవి శ్రీనివాసులుని సన్మానం చేసిన టిపిసిసి సీనియర్ నాయకులు రూడావత్ రఘు నాయక్



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో 58వ డివిజన్ కార్పొరేటర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన చలువగాలి రమాదేవి శ్రీనివాసులుని మంగళవారం వారి నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు రూడావత్ రఘు నాయక్ మరియు ప్రముఖ గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత మరియు పార్టీపై ఉన్న నమ్మకంతోనే రమాదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని కొనియాడారు.

ముఖ్యంగా 58వ డివిజన్ అభివృద్ధికి ఆమె నిరంతరం కృషి చేస్తారని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారని ఆకాంక్షించారు. ఈ విజయం కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపిందని వారు పేర్కొన్నారు. అనంతరం చలువగాలి రమాదేవి శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న డివిజన్ ప్రజలకు మరియు సహకరించిన టిపిసిసి సీనియర్ నాయకులు రూడావత్ రఘు నాయక్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా డివిజన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆమె స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సేవా సంఘం రాష్ట్ర నాయకులు రామావత్ రవి రాథోడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరావత్ రాజేష్ నాయక్ , మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉ గిరిజన సేవా సంఘం ఉపాధ్యక్షులు పాత్లవాత్ తిరుపతి నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ రత్నవత్ సుమన్ నాయక్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి/ అక్షిత న్యూస్:** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని,ఎన్నికల నియమనిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ లో పీఓ, ఏపీ ఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు.పీఓ, ఏపీ ఓ లు ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఇచ్చే మెటీరియల్, బ్యాలెట్ బాక్స్, , ప్రిసైడింగ్ అధికారుల డైరీ, బ్యాలెట్ పేపర్ అకౌంటు, ఏజెంట్ల సమక్షం లోనే బ్యాలెట్ బాక్సులను తెరవడం వంటి అంశాలు వివరించారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలని, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల విషయంలో ప్రత్యేక జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల ఆర్.ఓలు తమ బృందంలోని ఎన్నికల సిబ్బంది అందరికీ నియమ, నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రామలింగం, పి. ఓ, ఏ పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ

### అడుగడుగునా భారీ గజమాలలతో సత్కారం

### జడ్చర్ల పట్టణ ప్రజలు, కార్యకర్తలు,అభిమానులకు అభివాదం చేస్తూ ధన్యవాదాలు తెలిపిన మాజీ మంత్రి





**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఊరు వాడ బీఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు కేక్ కట్ చేసి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.జడ్చర్ల పట్టణంలో చౌరస్తాల్లో అడుగడుగునా అభిమానులు,నాయకులు,కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ లు కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.అభిమానులు గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.బాలానగర్, రాజాపూర్,గొల్లపల్లి చౌరస్తాలో అభిమానులు మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకను ఇంతగొప్పగా నిర్వహించిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

**విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం..**

మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్చర్ల ప్రేమ్ రంగా గార్డెన్స్ లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ బ్లడ్ క్యాంప్ లో మొత్తం 1296 మంది అభిమానులు, కార్యకర్తలు,అభిమానులు రక్తదానం చేసి లక్ష్మారెడ్డి మీద తమ అభిమానాన్ని చాటుకున్నారు. వరుసగా 22 వ యేట కూడా లక్ష్మారెడ్డి పిలుపు అందుకొని రక్తదానం చేసి తమ అభిమానం చాటుకున్నారు.బ్లడ్ డొనేషన్ చేసిన వారిని మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటో దిగి అభినందించారు. రక్తదానం చేసి ఎంతోమందికి ప్రాణ దాతలుగా నిలుస్తున్న అభిమానుల ప్రేమ వెలకట్టలేనిద్నారు. మాజీ మంత్రి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు

### కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులుని అత్యధిక ఓట్లతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్. ఈ సందర్భంగా గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజా సమస్యలను నేరుగా అర్థం చేసుకొని పరిష్కరించే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపిస్తే,10వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు,రోడ్లు, డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు, వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రతి వార్డు అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, 10వ వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మలపల్లి లీల సంజీవులు ను గెలిపించి, అభివృద్ధికిభాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శ్రీనివాస్,సార్ల లింగం ముదిరాజ్,బొచ్చు ఎల్లయ్య యాదవ్,ఏర్పుల రాజు, ఉప్పల వంశీ కృష్ణ,ఈగ కనకరాజు, రుద్రారం దుర్గయ్య,చింతల రమేష్ మరియు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.